


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 13 జూన్ 2025 పేజీలు 8


### ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ, పెండింగ్ కేసులు, భూ సమస్యలు

# నెలలోగా పరిష్కరించాలి




- ఎస్‌సి, ఎస్‌టి వారికి అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలలో అవకాశం కల్పించాలి
- ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు
- తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్.టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ భాదితులకి సత్వర న్యాయం జరిగేలా చూడాలని, ఎస్.సి.,ఎస్.టి. అట్రాసిటీ పెండింగ్ కేసులు జులై 12 లోగా పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్ సి,ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్ సి, ఎస్ టి అత్యాచార కేసులు, భూ సమస్యలు,వివిధ శాఖల ద్వారా ఎస్.సి. ,ఎస్. టి లకు సంక్షేమ పథకాల అమలు పై తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణలతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈసందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ ఎస్.సి.,ఎస్.టి.లకు సంబంధించిన భూ సమస్యలు కూడా నెల రోజుల్లోగా జూలై 12 నాటికి భూ భారతి నూతన చట్టం ద్వారా పరిష్కారం చేయాలని సూచించారు ధరణి ద్వారా పరిష్కారం కాని వాటిని భూ భారతి నూతన చట్టం ద్వారా ఎస్.సి.లు,ఎస్.టి. ల భూ సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. పోలీస్ శాఖ ద్వారా నమోదు అయిన ఎస్.సి.,ఎస్‌టి కేసులు గురించి ఎస్.పి.డి.జానకి వివరించారు. ఈ సంవత్సరం 26 కేసులు నమోదు కాగా 6 ఛార్జీ షీట్ చేసినట్లు,20 కేసులు విచారణలో ఉన్నట్లు తెలిపారు. గత సంవత్సరం 78 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 2014 సంవత్సరం నుండి 2023 వరకు 530 కేసులకు గాను 90 కేసులు ఛార్జిషీట్ వేయలేదు కారణాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని కోర్ట్‌లో పెండింగ్, కుల ధృవీకరణ పత్రాల వలన పెండింగ్ ఉన్నట్టు తెలిపారు. కుల ధృవీకరణ సర్టిఫికెట్ పెండింగ్ ఉంటే ఎస్.సి.అభివృద్ధి అధికారి అటువంటి కేసులకు సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ధృవీకరణ సర్టిఫికెట్‌లు జారీచేయాలని అన్నారు. 2023-24 సంవత్సరం 27 అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు పరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు ఈ సంవత్సరం 71 మందికి 78 లక్షలు పరిహారం చెల్లింపుకు నిధులు రావలసి ఉందని తెలిపారు. సంబంధిత శాఖ రాష్ట్ర అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో మాట్లాడి నిధులు విడుదల చేస్తానని చైర్మన్ తెలిపారు. విద్యుత్‌శాఖ ద్వారా ఎస్.సి., ఎస్.టిలకు గృహ, వ్యవసాయ కనెక్షన్‌లు అత్యంత ప్రాధాన్యత నిచ్చి యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయాలని ఎస్.పి.డి. సి.ఎల్ ఎస్.ఈని ఆదేశించారు. 400 సంవత్సరాల నుండి ఎస్.సి.,ఎస్.టి.లు అణచి వేయబడ్డారని, అసమానతలు లేని సమానత్వ తెలంగాణ నిర్మాణం జరగాలని అన్నారు. కమిషన్ 33 జలాల్లో గురుకుల పాఠశాలలు, బాసర ఐఐఐటి పర్యటించి సమస్యలు పరిష్కారం చేసినట్లు తెలిపారు. బాసర ఐఐఐటిలో విద్యార్థులు ధర్నాచేస్తే పర్యటించి ప్రభుత్వానికి విద్యార్థుల సమస్యల పై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు,ప్రభుత్వం వి.సి. ని,సిబ్బందిని మార్చినట్లు తెలిపారు. ఉస్మానియా,కాకతీయ కు దళితులను రిజిస్ట్రార్ గా నియామకం చేయడం జరిగిందని అన్నారు. ఎస్.సి.,ఎస్.టి కమిషన్ ఎస్.సి.,ఎస్.టిలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం దిశగా పనిచేస్తుందని పేర్కొన్నారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు బాలయ్య,రవీంద్ర బాబు,లక్ష్మణ్, మోహన్ లాల్, కృష్ణయ్యలు సమస్యలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం వినతిపత్రాలు అంద చేశారు. డిక్కీ నుండి వెంకటయ్య కమిషన్ దృష్టికి వివిధ సమస్యలు వివరించి వినతి పత్రం అంద చేశారు. కార్యక్రమంలో ఎస్.పి.డి జానకి,

మిగతా 2లో

# జడ్చర్లలో భారీ వర్షం..

- వర్షంలో ఎమ్మెల్యే సహాయక చర్యలు
- నేతాజీ చౌరస్తాలో ట్రాఫిక్‌జామ్, లోతట్టు ప్రాంతాల్లో అధికారుల ఉరుకులు పరుగులు



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణంలో గురువారం కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై నీరు చేరడంతో ట్రాఫిక్ జామ్ అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అక్కడికి చేరుకొని తనే స్వయంగా సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షంలో తడుస్తూనే పరిస్థితి సమీక్షిస్తూ ట్రాఫిక్ ను నియంత్రించారు. మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరద నీటిని రహదారికి పక్కకు మళ్లించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాక, ట్రాఫిక్ నియంత్రణలో స్వయంగా పాల్గొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నల్లకుంట చెరువుకు నీరు చేరే ప్రధాన కాల్వలను పూడ్చి వేయడంతో పాటు, పట్టణ డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యంగా నిర్వహించిన ఫలితంగా ప్రతి వర్షంలో జడ్చర్లలో ఈ సమస్యలు తలెత్తుతున్నాయి అని విమర్శించారు. భవిష్యత్‌లో పరిస్థితి ఇలా ఉండకూడదనే ఉద్దేశంతో, తాను ఎమ్మెల్యే అయ్యాక పట్టణంలో వర్షపు నీరు నిలకడ లేకుండా సజావుగా వెళ్లిపోడానికి అవసరమైన స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మించేందుకు రూ.14 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. దీనికి సంబంధించి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందనీ, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల్లో అధికారులు బీ పట్టణంలో కురిసిన భారీ వర్షానికి

మిగతా 2లో





# జూరాల ప్రాజెక్టుకు 14,500 క్యూసెక్కుల ఇన్ఫ్లో

**ధరూర్ మేజర్ న్యూస్ :** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వస్తున్న ఇంట్లో వాళ్ళు స్వల్పంగా పెరిగినట్లు బిజెపి అధికారులు తెలిపారు సాయంత్రం 14,500 క్యూసెక్కుల ఇన్ఫ్లో రాగా విద్యుత్ ఉత్పత్తి కోసం 7,469 క్యూసెక్కుల నీటిని నెట్టెంపాడు లిఫ్ట్ కోయిల్ సాగర్ లిఫ్టుకు 315 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 8 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్టు పిజెపి అధికారులు తెలిపారు. మొత్తం అవుట్ ఫ్లో 9.352 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 8.750 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు.

# పదరలో పౌల్ట్రీ షెడ్డును పరిశీలించిన కలెక్టర్





**పదర. మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో గురువారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటుచేసిన పౌల్ట్రీషెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి మండలానికి కోళ్ల పెంపకం కోసం పౌల్ట్ షెడ్డు నిర్మాణానికి రెండు లక్షల 90000 రూపాయలు ప్రభుత్వం యూనిట్ మంజూరు చేసిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో కోళ్ల పెంపకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందివ్వడం జరిగిందని ఆయన అన్నారు. కోళ్ల పెంపకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు. నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకొని పౌల్ట్రీ కోళ్ల పెంపకాన్ని చేపట్టినట్టయితే మాంసము. గుడ్ల ద్వారా అధిక ఆదాయము వస్తుందని ఆయన అన్నారు. అయితే కోళ్ల పెంపకంపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మండల పరిధిలోని పెట్రాల్ సే ను గ్రామాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య లబ్ధిదారుడు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
13 జూన్ 2025

## నెలలోగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్.డి.ఓ నవీన్,ఎస్.సి.అభివృద్ధి అధికారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ చేరుకున్న కమిషన్ చైర్మన్ సభ్యులకు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,ఎస్.పి.డి జానకి లు స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సందర్శన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సందర్శించి బ్యాంక్ ద్వారా అందించిన రుణాలు,ఎస్.సి.,ఎస్.టి.లకు ఎంత మందికి రుణం అందించారు వివరాలు బ్యాంక్ ఏ.జి.ఎం. రమేష్ వివరించారు. ఎస్.సి.,ఎస్. బాదేపల్లి జడ్.పి.బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎస్.సి.,ఎస్. టి కమిషన్ చైర్మన్ సభ్యులు జడ్చర్ల బాదేపల్లి జడ్.పి.బాలుర ఉన్నత పాఠశాలను కమిషన్ చైర్మన్,సభ్యులు సందర్శించారు.గురువారం పాఠశాలలు ప్రారంభం కావటం తో విద్యార్థిని,విద్యార్థులకు చైర్మన్ బక్కి వెంకటయ్య,సభ్యులు స్కూల్ యూనిఫామ్, నో ట్ బుక్స్ పంపిణీ చేశారు. 500 కంటే పదవ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన 16 మంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అంద చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే 1140 మంది విద్యార్థులు,ఉన్న అతి పెద్ద పాఠశాల ను సందర్శించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.నిన్నటి తో జూన్ 11 నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరం లోకి అడిగి శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు.అంబేద్కర్ విద్యతో ప్రపంచాన్ని జయించ వచ్చని తెలిపారు.పాఠశాల ఎంతో మంది పేద విద్యార్థులకు విద్య నందిస్తుందని అన్నారు.దివంగత మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం అన్నట్టు కలలు కనండి కలలు సాకారం చేసుకోవాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,జిల్లా ఎస్.సి.అభివృద్ధి అధికారి సుదర్శన్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్దన్,ఎం.ఈ. ఓ మంజుల,తహశీల్దార్ నర్సింగ రావు, ఏ.ఎం. ఓ దుంకుడు శ్రీనివాస్,పాఠశాల హెచ్.ఎం.చంద్ర కళ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో భారీ వర్షం..

(మొదటి పేజీ తరువాయి)

స్థానికి మున్సిపల్ అధికారులు, పాలకులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలకు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాలతో కమిషన్ లక్ష్మారెడ్డి పద్మావతి కాలని, గౌరీ శంకర్ కాలని, రాజీవ్ నగర్ తదితర కాలనీలలో పర్యటించి కాలువల పరిస్థితిని పరిశీలించారు. కాలువల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని త్వరలోనే కాలువ వైశాల్యాన్ని పెంచుతామని అన్నారు.

## మఖ్తల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### - లారీని ఢీకొట్టిన వోల్వో బస్సు

### - 18 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు






**మఖ్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని వోల్వో బస్సు ఢీకొట్టడంతో 18 మందికి తీవ్ర గాయాలైన సంఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. 30 మంది ప్రయాణికులతో ఉన్న వోల్వో బస్సు లారీని ఢీకొనడంతో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 167 వ జాతీయ రహదారి బొందల్ కుంట గ్రామ స్టేజీ సమీపం దగ్గర జరిగింది. శివమొగ్గ నుంచి దాదాపు 30 మంది హైదరాబాద్ కి వెళ్తున్న శ్రీ దుర్గాంబా ట్రావెల్స్ బస్సు వర్షం పడుతుండటంతో ప్రమాదవశాత్తు లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడం తో దాదాపు 18 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా డ్రైవర్ రెండు కాళ్ళు విరిగి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. పలువురి ప్రయాణికుల పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. సమాచారం అందుకున్న మక్తల్ పోలీసులు సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. ఈ బస్సులో దాదాపు 30 మంది పైనే ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.

## ఇంటిగ్రేటెడ్ ఫలితాలు విడుదల

**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్** :పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ మొదటి ఒకటి మరియు మూడవ సెమిస్టర్ ఫలితాలను ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ గురువారం పరిపాలన భవన్ లో విడుదల చేశారు. మొదటి సెమిస్టర్ లో 37.74%, మూడవ సెమిస్టర్ లో 42.11% ఉత్తీర్ణత సాధించారని ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ తెలిపారు.పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ మాట్లాడుతూ, ఫలితాలను అధికారిక వెబ్సైట్ లో చూసుకోవాలని అన్నారు. అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర కిరణ్ ,డాక్టర్ అనురాధ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాసేవే నా లక్ష్యం

### - లెర్నింగ్ లైసెన్సులు అందజేత

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజాసేవే తమ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో గత సంవత్సరంలో ఐక్యత ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళ లో లైసెన్స్ కొరకై దరఖాస్తు చేసుకున్న 24 గ్రామ పంచాయతీలకు చెందిన దాదాపు 90 మందికి పైగా అభ్యర్థులకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత లెర్నింగ్ లైసెన్సులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరంలో ఐక్యత ఫౌండేషన్ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కొన్ని అనివార్య కారణాల లైసెన్స్ లు అందించే ప్రక్రియ కొంచెం ఆలస్యం కావడం జరిగిందన్నారు, దరఖాస్తు చేసుకుని లెర్నింగ్ లైసెన్స్ ఎగ్జామినేషన్ పూర్తి చేసుకున్న వాళ్లందరికీ ఉచితంగా లెర్నింగ్ లైసెన్స్ అందించడం జరిగిందన్నారు, కల్వకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 90 మందికి పైగా అభ్యర్థులకు లెర్నింగ్ పత్రాలు అందజేశామని సుంకిరెడ్డి వివరించారు, మండలాల వారిగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గం లో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లెర్నింగ్ లైసెన్సు అందిస్తామని ఆయన పేర్కొన్నారు, అనంతరం లెర్నింగ్ లైసెన్స్ పొందిన అభ్యర్థులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసా బాలరాజ్,వివిధ గ్రామాల సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, నంబి ఇస్తారీ, విజేందర్ రెడ్డి, మధు, పరమేష్, వినోద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎముక రవి, ఐలెన్, మహేందర్, యువజన నాయకులు శివప్రసాద్, పర్శపాకుల రమేష్, మాలిక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్, శ్రీపతి, శేఖర్, శ్రీను తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని యంగంపల్లి, గుండూరు గ్రామాలలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల ను పంపిణీ చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో గర్భిణీలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెడికల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మయ్య, పోతరపల్లి కృష్ణయ్య, పోతుగంటి నాగేంద్రం, బీరప్ప, నాగయ్య, రాములు ,ఆశ వర్కర్లు, మహిళలు తదితరులు ఉన్నారు.

## ప్రధానమంత్రి మత్స్య సంపద సమృద్ధి యోజన కిసాన్ క్రెడిట్ కార్డు (పిఎంఎంఎస్ఎస్ -వైకెసిసి) అవగాహన సదస్సు



**మాగనూరు మేజర్‌రూల్స్:** మండల కేంద్రంలోనీ శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయం దగ్గర ప్రధానమంత్రి మత్స్య సంపద సంధి యోజన కిసాన్ క్రెడిట్ కార్డు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సదస్సులో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత కుమార్ ముదిరాజ్ జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, ఎల్‌డిఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ(పిఎంఎంఎస్ఎస్- వైకేసిసి)కింద వచ్చే వివిధ రకాల లోన్ల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు మత్స్య కారులు అప్లై చేసుకుని లబ్ధి పొందవలసిందిగా కోరారు. మాగనూర్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ మహిళా మత్స్య సహకార సంఘలా ఏర్పాటు విషయంలో మరియు కొత్త సభ్యత్వాలు చేర్చుకోవడంపై జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ హనుమంతు, ఎఫ్ఓ శ్రీ వర్ధన్, అనిల్ కుమార్ మాగనూరు, కృష్ణ, మండలాల గ్రామాల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సెక్రటరీలు గడ్డం నరేష్ ,దండు ఆనంద్, దండు బసవరాజ్, వర్కుర్ ఆంజనేయులు, వర్క్యూర్ నరేష్ ,మాజీ అధ్యక్షులు కే కృష్ణయ్య ,ఖాన్ దొడ్డి గ్రామ అధ్యక్షులు తిప్పన, ముడుమాల్ గ్రామ అధ్యక్షులు రంగప్ప, వర్కుర్ గ్రామ అధ్యక్షులు వెంకటప్ప, వడ్వాట్ గ్రామ అధ్యక్షులు నర్సింలు, గురవులింగంపల్లి అధ్యక్షులు నర్సింలు ,పర్మందొడ్డి అధ్యక్షులు భీమేష్ వివిధ గ్రామాల సొసైటీ డైరెక్టర్లు దుకాణం ఆనంద్, శ్రీనివాసులు సభ్యులు పుంజనూర్ బాలు, వర్క్యూర్ రాజు,బులిమిని ఆంజనేయులు, వంశి ,పవన్, నర్సింలు పుంజనూర్ మహాదేవ్, పాల్గొన్నారు.

## మిడ్జిల్ జడ్పి హైస్కూల్‌లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ : ఎమ్మెల్యే



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్‌లు మరియు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం మహిళా సమైక్య కార్యాలయంలో గ్రామీణ స్వరాజ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తల్లిదండ్రులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎస్పీనీ కలిసిన జిల్లా ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా ఆర్టీఏ మేంబర్ పోషల్ రాజేష్ గురు వారం నారాయణ పేట జిల్లా సూపర్ ర్డెంట్ ఆఫ్ పోలీస్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్టీఏ జిల్లా మెంబర్‌గా ఎన్నికైన పోషల్ రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో జరిగే రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమం లో చురుకుగా పాల్గొనాలని రోడ్డు రవాణా శాంతిభద్రతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యాల యంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రజలకు సహకారాలు అందించాలని రాజేష్‌కు సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని రోడ్డు రవాణా సంస్థ పై ప్రజలకు భద్రత కల్పించుటలో ఈ పాత్ర చురుకుగా ఉండాలని ఎస్పీ సూచించారు.

## కొండారెడ్డిపల్లి రెవెన్యూ సదస్సును సందర్శించిన కలెక్టర్



**వంగూరు మేజర్ న్యూస్ :** భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తుకు రెవెన్యూ సదస్సులో భూభారతి చట్టం ద్వారా పరిష్కారంలభిస్తుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఆయన గురువారం మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసమస్యల శాశ్వతపరిష్కారానికి చేపట్టిన నూతన ఆర్ఓఆర్ భూభారతి చట్టం-2025 అమలులో భాగంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఫీల్డ్ విచారణ పూర్తి చేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీను వంగూరు తహసిల్దార్ మురళీమోహన్ రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** నల్లమల ముద్దుబిడ్డ టిపిసిసి ఉపాధ్యక్షులు %ఁ% ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం అంబగిరి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు కాశన్న యాదవ్, ఐయాటుయుసి మండల అధ్యక్షుడు చందు నాయక్, చందులాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాచాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని రాచాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు స్వాగతం పలుకుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతయ్య, రవీందర్ రెడ్డి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ జగన్నాథం ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే భూభారతి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ తహసిల్దార్ కిషోర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హర్ష అన్నారు. జడ్చర్ల మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి చట్టం పైన అవగాహన కల్పించారు. అలాగే రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టీ. చెన్నయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వనం కృష్ణయ్య , గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గుర్రాల ఆంజనేయులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యం

### గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రయ్య



**లింగాల,మేజర్ న్యూస్:** విద్య ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యమని పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య, ప్రధానోపాధ్యాయులు గార్లపాటి పాండు అన్నారు. గురువారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో 2025-26 విద్యాసంవత్సర పునః ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. 9 మంది నూతన విద్యార్థులు వివిధ తరగతులలో ప్రవేశం పొందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అన్నారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత మెరుగైన విద్య పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గార్లపాటి పాండు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య, ఏపీసీ చైర్మన్ పలుస నాగమణి ఉపాధ్యాయులు హరికృష్ణ, రేష్మ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఉమ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తతండా అక్రమాలపై చర్యలు తీసుకోండి

### - ఎమ్మెల్యేకు స్థానికుల వినతి



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** కొత్త తండాలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, తండా అభివృద్ధిపై దృష్టి సారించాలని తండా యువకులు గురువారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో 6 ఎకరాల భూమిని పట్టదారు నుండి కొనుగోలు చేసి గిరిజనుల ఇండ్లకు కేటాయించిందని గుర్తు చేశారు. నిర్మాణాలు చేయగా మిగిలిన స్థలంలో తండా అభివృద్ధి కొరకు గ్రామ పంచాయతీ,మినీ ఫంక్షన్ హాల్, అంగన్వాడీ భవనం వంటి వాటిని నిర్మించి, ఉపయోగించాలని నిర్ణయించి ఈ మధ్యనే గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానంచేసి గ్రామ పంచాయతీ భవనం కొరకు శంకుస్థాపన కూడా చేసినట్టు తెలిపారు. ఈమధ్య కొందరు దళారులు, అసాంఘిక శక్తులు కుమ్మక్కై అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని దానికి నాలాకన్వర్షన్ చేయించి,నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌గా మార్చి ఇతరులకు అక్రమ రిజిస్ట్రేషన్ చేసి హుటాహుటిన అక్రమ నిర్మాణాలను చేపట్టినట్టు తెలిపారు . అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని గ్రామ పాలకవర్గానికి,గ్రామ సెక్రటరీ సంబంధిత అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసిన నిర్లక్ష్యం చేస్తూ పరోక్షంగా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ కొత్త తండా అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ తండా ప్రజలకు అన్యాయం చేయడం జరిగిందన్నారు. కొత్త తండా గ్రామానికి జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, తండా అభివృద్ధిలో భాగంగా గ్రామ పంచాయతీ, మినీ ఫంక్షన్ హాల్, అంగన్వాడీ భవనం వంటి వాటిని నిర్మించే విధంగా స్థలాన్ని కాపాడాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వడత్యవత్ రమేష్ నాయక్, నేనవత్ శంకర్ నాయక్, భద్రు నాయక్, చందర్ నాయక్, ఆనంద్ నాయక్, ధనుంజయ నాయక్, లక్ష్మణ్ నాయక్,రఘు నాయక్, మంజునాథ్, రమేష్ నాయక్, రాజేష్ నాయక్,రాజు నాయక్,అనిల్ నాయక్, గోపాల్ నాయక్,సుధాకర్, ఉప్పు నాయక్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ అచ్చంపేట పట్టణంలో మోదీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలనపై కార్యశాల కార్యవర్గ సమావేశం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం 11 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం భారతీయ జనతా పార్టీ అచ్చంపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో కార్యశాల (వర్క్‌షాప్) మరియు కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు గండు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ కట్ట సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో చేపట్టిన ముఖ్యమైన విజయాలను, పరివర్తనాత్మక కార్యక్రమాలను ఆయన వివరంగా వివరించారు. అనంతరం కట్ట సుధాకర్ రెడ్డి ప్రసంగంలోని ముఖ్యాంశాలు: శ్రీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మోదీ పరిపాలనలో భారతదేశం అనేక రంగాలలో అపూర్వమైన ప్రగతిని సాధించిందని తెలిపారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యమైన అంశాలుఆర్థిక సాధికారత భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో మోదీ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని, జీఎస్‌టీ వంటి సంస్కరణలు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని వివరించారు. అందరికీ సంక్షేమం ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన, జన ధన్ యోజన వంటి పథకాలు కోట్లాది మంది నిరుపేదలకు, అట్టడుగు వర్గాల ప్రజలకు ఎలా ప్రయోజనం చేకూర్చాయో వివరించారు. మౌలిక సదుపాయాల విప్లవం రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మోదీ ప్రభుత్వం భారీ పెట్టుబడులు పెట్టిందని, ఇది దేశాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. జాతీయ భద్రత బలోపేతం: రక్షణ రంగంలో "ఆత్మనిర్భర్ భారత్" (ఆత్మనిర్భర భారతదేశం) లక్ష్యాన్ని సాధించడంలో, సరిహద్దు భద్రతను పటిష్టం చేయడంలో మోదీ ప్రభుత్వం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. అంతర్జాతీయ గుర్తింపు ప్రధాని మోదీ నాయకత్వం భారతదేశ ప్రతిష్టను ప్రపంచ వేదికపై గణనీయంగా పెంచిందని, అంతర్జాతీయ సంబంధాలు బలోపేతం అయ్యాయని సుధాకర్ రెడ్డి సగర్వంగా తెలిపారు. సుపరిపాలన: అవినీతి రహిత పాలనను అందించడానికి, పారదర్శకతను పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలను కూడా ఆయన వివరించారు. కార్యకర్తలకు పిలుపు: ఈ సందర్భంగా, శ్రీ కట్ట సుధాకర్ రెడ్డి పార్టీ కార్యకర్తలను ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరించాలని, పార్టీ సిద్ధాంతాలను స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ప్రతి ఇంటికీ వెళ్లి మోదీ ప్రభుత్వ విధానాల సానుకూల ప్రభావాన్ని వివరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేణయ్య, బాలాజీ, వెంకట్ శెట్టి అడ్వకేట్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందులాల్ చౌహాన్, నాయకులు రంగినేని రవీందర్, వెంకటేష్, బీజేవైఎం నాయకులు శివచంద్ర అమర్, మధు భూపాని, అభి యాదవ్, పత్య నాయక్, బయ్య రాజు, చైతన్య చారి, శివాజీ నరేష్, లీలా బాయి, అజయ్, జూలూరి స్వప్న, భాస్కర్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పిల్లల భవితకు పునాది అంగన్వాడీ : సిడిపిఓ దమయంతి



**లింగాల, మేజర్ న్యూస్:** పిల్లల భవితకు పునాది అంగన్వాడీ లని, రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులను పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా అంగన్వాడీలలో నమోదు చేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని సిడిపిఓ దమయంతి అన్నారు. గురువారం లింగాల ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషకాహారం, కిచెన్ గార్డెన్ అభివృద్ధి, లబ్ధిదారులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. అంగన్వాడీల్లో ప్రీ ప్రైమరీ విద్యను పూర్తిచేసిన ఐదేళ్ల పైబడిన చిన్నారులను ధ్రువపత్రాలను ఎంఈఓ బషీర్ అహ్మద్ తో కలిసి చిన్నారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. విద్య, ఆరోగ్య, సామాజిక పరంగా అన్ని విధాలుగా మహిళలను, యువతులను, కిశోర బాలికలను అంగన్వాడిల ద్వారా చైతన్యపరచుతున్నట్లు తెలిపారు. తల్లి బిడ్డల క్షేమం కోసం అంగన్వాడీల అందిస్తున్న సేవలను సద్వినియోగపరచు కొవాలని సూచించారు. ప్రీ ప్రైమరీ విద్య కోసం పిల్లలను చేర్పుకోవడం అంగన్వాడీ టీచర్ల బాధ్యతని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ఒకటవ తరగతిలో చేరే ముందు అందుకు సన్నద్ధతగా అంగన్వాడీలో అమలుపరుస్తున్న పూర్వ ప్రాథమిక విద్య దోహదపడుతుందని అన్నారు. ఆటలు, పాటలు. కథల రూపంలో విద్యాబోధన ఉంటుందని కాబట్టి పిల్లలను ప్రీ ప్రైమరీ విద్య కోసం అంగన్వాడిలో నమోదు చేసుకునే విధంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అందుకు విద్యాశాఖ పరంగా తమ సహకారం ఉంటుందని అన్నారు. అన్ని వసతులు నాణ్యమైన చదువును అందించే పూర్వ ప్రాథమిక విద్యకు అంగన్వాడీల్లో, ప్రాథమిక ,ఉన్నత విద్యకై ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ సుభిక్షంగా ఉండాలి

## - గద్వాల ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికినా మున్నూరు సంఘం నాయకులు, యూత్ సభ్యులు

**ధరూర్ మేజర్ న్యూస్:** రాయచూరు పట్టణంలో ఏరువాక పండుగ పౌర్ణమి సందర్భంగా రాయచూరు పట్టణ మున్నూరుకాపు ఆధ్వర్యంలో నిర్వహించిన ముంగారు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎద్దులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు రాయచూరు మున్నూరు కాపు సంఘం నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని శాలువా కప్పి, జ్ఞాపకం ఇచ్చి ఘనంగా సన్మానించారు మున్నూరు కాపు సంఘం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే ప్రారంభించి వడ్డించడం జరిగింది.గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, కర్ణాటక రాష్ట్రంలో రైతు ఆనందంగా, సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందన్నారు. ఆధునిక కాలంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు సంబురాలు చేసుకోవడం అభినందనీయమన్నారు. రైతులు చల్లగా ఉంటేనే రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ రాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించిందని వర్షాలు పుష్కలంగా పడిపంటలు సుభిక్షంగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.మున్నూరు కాపు సమాజ అభివృద్ధి కోసం నా వంతుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు



అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, జి వేణుగోపాల, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ మురళి, రాయచూర్ కౌన్సిలర్ తిమ్మారెడ్డి నాయకులు ఉరుకుందు, చంద్రశేఖర్ , యుగంధర్ గౌడ్, రాయచూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బడి గంట మోగింది



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు వేసవి సెలవులు తర్వాత పున:ప్రారంభం అయ్యాయి.గురువారం మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో మెగా తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిథులుగా, ఎంపీడీవో జయరాం నాయక్,ఎంఈఓ నాగ్యా నాయక్,ఎంపీఓ భద్రూ నాయక్ హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను,నోటు పుస్తకాలను, ఏకరూప దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు,భోజనం,అందిస్తూ మంచి విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాయులచే బోధించడం జరుగుతుందని,ప్రైవేటు పాఠశాలల్లో బట్టి విధానం ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ఉంటుందని, ఏఐ ఆధారిత బోధన ఉంటుందని గ్రామాలలోని ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జీవరత్నం ఏపీవో జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,గోపాల్ గౌడ్,శ్యామ్ సుందర్ రెడ్డి, రాములు, మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలను పరిష్కారమవుతాయి

### - జిల్లా అదునపు కలెక్టర్ లక్ష్మి నారాయణ



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని చింతరేవుల గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ భూములపై రైతులకు పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు.అన్ని రకాల భూ సమస్యలకు భూభారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం వరకు కొనసాగుతుందని తెలిపారు. రైతులు తమ భూసమస్యల వివరాలతో సంబందిత ఫారాలను నింపి సమర్పించాలని సూచించారు.అధికారులు ప్రతిరోజూ దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అప్డేట్ చేయాలనీ ఆదేశించారు. ఫారాల స్వీకరణ నుండి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి దశలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలనీ, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని, భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

### - ఈనెల 20 తో చివరి గడువు - ఏవో సుదర్శన్ గౌడ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** వ్యవసాయ పెట్టుబడి సహాయం కోసం మండలంలోని రైతులు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం (ఖరీఫ్ ) 2025-26 సంవత్సరానికి గాను భూ భారతి (ధరణి) పోర్టల్ లో తేదీ 5 జూన్ 2025 నాటికి భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్ని పట్టాదారు పాసుపుస్తకం కలిగిన రైతులు అర్హులన్నారు. కాబట్టి వారు రైతు భరోసా (రైతు బంధు) కు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. దరఖాస్తుదారులు రైతు భరోసా అప్లికేషన్ ఫారంతో పాటు భూమి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు ,బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్ కాఫీలను రైతులు నేరుగా ఆయా గ్రామాలలోని గ్రామ విస్తరణ అధికారి (ఏఈఓ)లకు సమర్పించాలని ఆయన సూచించారు. గతంలో రైతు భరోసా డబ్బులు పడుతున్న రైతులు ఆందోళన చెందకుండా, వారు ఇప్పుడు ఎలాంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని వారికి యధావిధిగా వారి పాత ఖాతాలోనే రైతు భరోసా నగదు జమ చేయబడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతు భరోసా ధరఖాస్తుకు ఈ నెల 20 శుక్రవారం తో గడువు ముగుస్తుందన్నారు. కావున అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## నూనె గింజల ప్రాముఖ్యతపై అవగాహన

### - శాస్త్రవేత్త డాక్టర్ మంజునాథ్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** పంట మార్పిడి చేసుకోవడం వల్ల రైతులకు అధిక లాభాలు ఉంటాయని దీంతోపాటు నూనె గింజలు పంట వేసుకోవడం వల్ల అధిక రాబడి ఉంటుందని జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మంజునాథ్ సూచించారు గురువారం మండల పరిధిలోని చెన్నూరు గోపాల్పేట రైతువేదికలో వికసిత కృషి సంకల్ప అభియాన్ ప్రకృతి వ్యవసాయంపై కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ పంటల ముందస్తు సాగు దాని మెరుగైన రకాలు నేల ఆరోగ్య నిర్వహణ అంశాలపై దృష్టి సారించే అవగాహన కార్యక్రమం అని తెలిపారు ఈ కార్యక్రమంలో గుజరాత్ నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతు వేదికలో వెబ్ కాస్ట్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు పంట మార్పిడి నూనె గింజల ప్రాముఖ్యత మెరుగైన హైబ్రిడ్ విత్తనాల అధిక రాబడి జీవన ఎరువులు గురించి రైతులకు సూచించారు కే వి కే మదనాపురం సీనియర్ శాస్త్రవేత్త శ్రీ రాజేంద్ర కుమార్



పచ్చి రొట్ట పంటలైన జీలుగా జనం వాడకాన్ని వరి వేరుశనగ మినుముల పంటల్లో యజమాన్యం పద్ధతులు చిరుధాన్యాలు వేసుకోవాలని రైతులకు సూచించారు విస్తరణ నిపుణురాలు డాక్టర్ భవాని మాట్లాడుతూ రైతులకు ప్రధాన పంటలైన వరి రకాలు విత్తడానికి సరైన సమయం అందుబాటులో ఉన్న పథకాల గురించి వివరించారు మండల వ్యవసాయ అధికారి కర్ణ శ్రీ ప్రకృతి వ్యవసాయ పథకం గురించి అవగాహన కల్పించారు పశువుల డాక్టర్ ఆంజనేయులు టీకాలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు జయప్రకాష్ రైతులు ఉన్నారు.

## పోలీసులకు సవాళ్లు విసురుతున్న దొంగలు







**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కుత పెటు దూరంలో ఉన్న యాదగిరి రోడ్‌లో గలశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, అదేవిధంగా వైష్ణవి దేవి దేవాలయంలో బుధవా రం మధ్య రాత్రి గుర్తు తెలియని దుండగులు గుడిలో ఎవరు లేరని రెక్కి నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవాలయం ఉండి పగలగొట్టి నగదు దోచుకెళ్లారు. పూజారి ఉండే గదిలో పూజ సామాగ్రితో పాటు విలువైన వెండి వస్తువులను ఎత్తుకెళ్లారు. గత వారం రోజుల క్రితం అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజారి పెళ్లి ఉండడంతో అప్పుడు కూడా ఉండి నీ ఎత్తుకెళ్లారు. గత రెండు సంవత్సరాల క్రితం అమ్మవారి బంగారు ఆభరణాలు రెండు తులాల బంగారం సుమారు లక్ష ఇరవై వేల విలువైన ఆభరణాలను అపహరించారు. మూడుసార్లు వరుసగా దొంగతనం జరిగిన నేటికీ దొంగలు ఎవరని తెలియకపోవడం ఆవేదన వ్యక్తం చేస్తున్న జనాలు. గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన నేటికీ దొంగలను పట్టుకోలేదు గురువారం ఉదయం పూజారి చూసి ఆలయ కమిటీ చైర్మన్ అయినా మనోహర్ గౌడ్ కి సమాచారం ఇవ్వడంతో ఆలయ కమిటీ సభ్యులతోపాటు కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయ్యప్ప స్వామి టెంపుల్ ముందు ఉన్న ఎక్లాస్ పురం మాజీ ఉపసర్పంచ్ ఉషప్ప కిరణం షాపులో పదివేల నగదు ఎత్తుకెళ్లారు . నారాయణపేట పట్టణంలోని అశోక్ నగర్ లో గల గజాలమ్మ దేవాలయంలో అమ్మవారి ఉండినీ అపహరించడానికి ప్రయత్నించారు అప్పటికే గుడి పూజారి మధ్య రాత్రి ఒంటిగంటకు సీసీటీవీ ఫుటేజీ చూడడంతో ఇద్దరు వ్యక్తులు కనిపించారు అప్పటికె కాలనీవాసులకు సమాచారం ఇచ్చి కొందరు వ్యక్తులను పిలవడంతో పారిపోయినట్లు గుడి స్వామి తెలిపారు.

## పాఠశాల పున: ప్రారంభోత్సవ వేడుకలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతలలో పాఠశాల పునః ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికి నూతన విద్యా సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బడి ఈడు పిల్లలు అందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించడం గురించి చర్చించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత లు మాట్లాడుతూ మన పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో అర్థవంతమైన కృత్యాధార భోధనతో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు, స్పోకెన్ ఇంగ్లీష్, గురుకుల ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుంది కాబట్టి బడి ఈడు పిల్లలు అందరినీ మన ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరడం జరిగింది. అతిథులుగా హాజరైన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు కట్ట అనంత రెడ్డి గారు, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు గారు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని అందుకు నిదర్శనం 49 గురుకుల సీట్లు సాధించడమే అన్నారు. కాబట్టి గ్రామ ప్రజలు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు,ఏక రూప దుస్తుల పంపిణీ



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ అధ్వర్యంలో గురువారం గ్రామ పెద్దల చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా విద్యా శాఖ ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో మొదటి రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సర్కార్ బడి బలోపేతానికి ప్రభుత్వం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతుల ద్వారా భోధన అందిస్తున్నట్లు తెలిపారు.నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, మాజీ ఎంపిటిసి రాంచందర్, రిటైర్డ్ పిఈటి క్షీరలింగప్ప, రిటైర్డ్ హెడ్మాస్టర్ రాంచందర్,మాజీ ఉప సర్పంచ్ నల్లే నర్సప్ప, బాల్రాజ్, మహాదేవ్ ,శ్రీనివాసులు, సాబు గౌడ్ ,మల్లప్ప, రాజు, సిద్రాం, ఉపాధ్యాయులు అనిత, అశోక్, అమృత, మాధవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ని జిల్లా పరిషత బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్ ఎంఈఓ ప్రభాకర్ పాఠశాల హెచ్ఎంటి విజయ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్న పద్మ రమాదేవి వీరమణి సునీత షబానా ప్రవీణ మహేశ్వరి లక్ష్మి ఉన్నారు.

## నేటి బిజెపి నిరాహార దీక్షను విజయవంతం చేయండి

### - దీక్ష స్థలాన్ని పరిశీలించిన నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజా వైద్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న నిర్వహించే బిజెపి నేతల 24 గంటల నిరాహార దీక్ష ను విజయవంతం చేయాలని జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ కోరారు.నిరాహార దీక్ష స్థలాన్ని గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ,కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ పరిశీలించారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రిని పట్టణానికి 12కిలోమీటర్ల దూరంలో ఉన్న అప్పక్ పల్లికి తరలించడాన్ని నిరసిస్తూ తలపెట్టిన ఆసుపత్రి కోసం బీజేపీ పోరాటంబి24 గంటల దీక్ష చేపట్టే దీక్షకు మద్దతు తెలపాలని కోరారు. ఈ నిరాహార దీక్ష సత్యనారాయణ స్వామి చౌరస్తాలో ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని దీక్షలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేతలు నాగు రావు నామాజీ,కే. రతంగ్ పాందురెడ్డి,జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ పాల్గొంటారు. ఈ దీక్షకు పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### సీడ్ కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా

## మోసపోయిన రైతులందరూ సమావేశానికి హాజరుకావాలి

### - ఎన్‌హెచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని నేడే జిల్లా కలెక్టర్ సమక్షంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే సీడ్ పత్తి రైతుల సమావేశంలో కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా మోసానికి గురై నష్టపోయిన విత్తనపత్తి రైతులు అందరూ నేడే( శుక్రవారం) సమావేశంలో పాల్గొనాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలోని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విలేఖర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనపత్తిని సాగు చేస్తూ ఆర్గనైజర్లు మరి కంపెనీ చేతిలో మోసపోయి నష్టపోయిన విత్తనపత్తి రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి గత కొద్ది రోజుల క్రితం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సీడ్పత్తి రైతులతో కలిసి వినతి పత్రం అందజేసి సీడ్ పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరగా కంపెనీలు మరియు ఆర్గనైజర్ల, రైతులతో కలిసి సమావేశం నిర్వహిస్తామని తెలిపినట్లు ఆయన తెలిపారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సిడ్ పత్తి రైతుల తరఫున కంపెనీ మరియు ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలపై గత దశబ్దాల నుండి రైతుల పక్షాన పోరాటం చేస్తున్నామని తెలిపారు. రైతులతో ఒప్పందాలు చేసుకొని,పెరిగిన పెట్టుబడికి అనుగుణంగా రేట్లు పెంచాలని జీఓటి ఫలితాల్లో అవకతకాలను నిరోధించి,దూదిని రైతుల ఎదురుగా తూకం వేయాలని మార్కెట్ రేట్ల ప్రకారం రైతులకు రేటు ఇవ్వాలని,విత్తన పత్తి పంటకు ఇచ్చిన అడ్వాన్స్ పై వడ్డీలు వసూలు చేయకూడదన్నారు. అక్రమంగా రైతుల భూములను దౌర్జన్యంగా గుంజుకోవడం మానుకొని, జీవోటీ ఫలితాలు వచ్చిన రెండు నెలల లోపే రైతులకు పేమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులతో ఒప్పందాలు చేసుకొని పెరిగిన పెట్టుబడికి అనుగుణంగా రేట్లు పెంచాలి. డీమాండు జీఓటి ఫలితాల్లో అవకతకాలను నిరోధించి,దూదిని రైతుల ఎదురుగా తూకం వేయాలి. అక్రమంగా రైతుల భూములను దౌర్జన్యంగా గుంజుకోవడం మానుకోవాలి. జీవోటీ ఫలితాలు వచ్చిన రెండునెలల లోపే పేమెంట్ ఇవాలి. కావున నేడే శుక్రవారం జరగబోయే ఈ సమావేశానికి ఆర్గనైజర్ల ద్వారా మోసపోయి నష్టానికి గురైన విత్తనపత్తి రైతులు అందరూ సమావేశానికి రైతులు తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు మీసాల కిష్టన్న, దొడ్డన్న, గోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్ లో జూలై 4 నుండి 14 తేదీ వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నియోజవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ వైద్య శిబిరం జూలై 4 నుండి 14 వరకు పది రోజులపాటు కొనసాగుతుం దని కంటిలోపం ఉన్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు, అదేవిధంగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాలకు సంబంధించిన సర్జరీలు చేయడం జరుగుతుందని తెలిపారు, కల్వకుర్తి నియోజకవర్గం లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు, పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు, కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసా బాలరాజ్, వివిధ గ్రామాల నాయకులు ప్రతాప్ రెడ్డి, నంబి ఇస్తారీ, విజేందర్ రెడ్డి, మధు, పరమేష్, వినోద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎముక రవి, ఐలెన్, మహేందర్, యువజన నాయకులు శివప్రసాద్, పర్షపాకుల రమేష్, మాలిక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్, శ్రీపతి, శేఖర్, శ్రీను తదితరులు ఉన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో తల్లిదండ్రులదే కీలక పాత్ర

### - సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్




**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో తల్లిదండ్రులే కీలక పాత్ర పోషించాలని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ, లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో గురువరం నారాయణపేట లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ వింధ్య నాయక్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మలించేందుకు తల్లితండ్రుల భాద్యత ఎంతో ఉందని తెలిపారు. తమ పిల్లలను పనికి పంపించి వారి భవిషతును నాశనం చేయొద్దు అన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు ఉన్నాయని బాల కార్మికులను పనిలో పెట్టుకోరాదని తెలిపారు. ఇళ్ల నుంచి పారిపోయిన పిల్లలను బాల కార్మికులుగా తాయారు కావడానికి గల కారణాలు బానిసలుగా మారడం, బాలల హక్కుల దుర్వినియోగం బాలల అక్రమ రవాణా, విద్యకు సంబంధిచిన విషయాలు మరియు చట్టాల గురించి వివరించారు. బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామజిక రక్షణ వ్యవస్థలు మరియు పథకాల గురించి వివరించారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు బాల కార్మికులుగా నెట్టబడిన పిల్లలను ప్రపంచమంతటా అనుభవించే ప్రతికూల మానసిక శారీరక ఆందోళన శారీరక ఆందోళన జ్ఞానాన్ని పెంచడానికి ఈ రోజు జరుపుకుంటారు. బడిలో వుండాలసిన పిల్లను అట పాటలతో గడపాలసిన బాల్యాన్ని బంధీ చేయడం ఒక అనాగరిక ఈ కార్యక్రమములో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ లక్ష్మిపతి గౌడ్ మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ నాగేశ్వరి గారు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్, రాధా,కార్మిక శాఖ అధికారి మహేష్ ఏ ఎస్సై ఆంజనేయులు మరియు ప్రిన్సిపాల్ శ్వేతజా మరియు పీల్ప్ రూపిక, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన బస్సు చార్జీలను తగ్గించాలి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్




**అచ్చంపేట మేజర్‌న్యూస్:** పెంచిన బస్‌పాస్ చార్జీలను తగ్గించాలంటూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ అచ్చంపేట నియోజకవర్గం సమితి కార్యదర్శి పెర్ముల.గోపాల్ నియోజకవర్గ సమితి నాయకులు ఎస్ మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చేత్తో ఇచ్చి ఒక చేత్తో లాక్కోవడం అంటే ఇదే కాబోలు మా లక్ష్మి పథకం పేరుతో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఇప్పుడు బస్సు చార్జీలు పెంచి బడి పిల్లల మీద బస్సు పాసుల బారాలేసి డొంకతిరుడు వాదనలు చెప్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టినప్పుడు మేధావులందరూ తెలంగాణ రాష్ట్రంలో మూడువేల బస్సులను కొత్త బస్సులను కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి సూచన చేశారు. అయినా ప్రభుత్వం పెడచెవిన పెట్టి పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. బస్సు చార్జీలు పెంచడం వలన పేద విద్యార్థులు ప్రజలపై అదనంగా బారాలు పడుతున్నాయని అన్నారు. వెంటనే బస్సు చార్జీలు తగ్గించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సమితి నాయకులు పరంధాములు, కార్మికులు లక్ష్మణ్, శివరాజు, చంద్రయ్య, కృష్ణ, తిరుపతయ్య, రాములు, రామకృష్ణ, చంద్రు, తదితరులు పాల్గొన్నారు.

## మోగిన బడిగంట విద్యార్థులు బడిబాట



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో గురువారం 2025-2026 వ సంవత్సరానికి గాను పాఠశాలలు మొదటి రోజు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గ్రామప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులతల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమిష్టి కృషి ప్రభుత్వ, సమాజ భాగస్వామ్యంతో విద్యార్థులకు వారి ఉజ్వల భవిష్యత్తుకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించుటకు కేంద్ర ప్రాథమిక పాఠశాల (సిపిఎస్) దామరగిద్దలో విద్యార్థులకు అవసరమైన "సి పి ఎస్ కిట్ "ను ప్రభుత్వము, మరియు దాతలు సహకారంతో అందజేయడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి సూచనలు, సలహాలు అందిస్తూ మా పాఠశాల అభివృద్ధికి మా గ్రామస్తుల సహకారం తప్పకుండా ఉంటుందని తెలియజేశారు. ఉపాధ్యాయులుమాట్లాడుతూ మా పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు,నోట్ బుక్స్, పెన్సిల్స్, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్,టై,బెల్ట్ షూస్ తదితర వస్తువులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బసి రెడ్డి,ఎం అశోక్, బాల్ రెడ్డి, సంజీవరెడ్డి, గుండయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందు ఉపాధ్యాయులు ఉషణప్ప, శంకరప్ప, అంజప్ప, తారాబాయి ,శ్రీలత భాగ్యమ్మ పాల్గొన్నారు. దాతలకు ధన్యవాదములు తెలియజేశారు.

## సర్కారు బడిలో అడ్మిషన్ల సందడి



**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం అయ్యాయి. అందులో భాగంగా మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల పునఃప్రారంభం తొలి రోజే 25 మంది విద్యార్థులు అడ్మిషన్లతో సందడి వాతావరణం మొదలైంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించిందన్నారు. 1 వ తరగతికి అంగన్వాడీ కేంద్రాలను నుంచి 15 అడ్మిషన్లు, ప్రైవేటు పాఠశాలల నుంచి 10 అడ్మిషన్లు 2 వ తరగతి నుంచి 5 వ తరగతికి వచ్చినట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ బడి బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక మౌలిక వసతులతో మెరుగుపరచడంతో ఎన్నడు లేని విధంగా సర్కార్ బడిలో విద్యార్థుల చేరికలు పేరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు సర్కార్ బడి, ఉపాధ్యాయుల పై పెట్టుకున్న నమ్మకానికి పాఠశాల బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మీ పిల్లల బంగారు భవిష్యత్తు సాధించే దిశగా నూతన విద్యా ప్రమాణాలతో విద్యను అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, , అస్మా నిషాత్,పద్మవతమ్మ, జ్యోతి, రవి కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలను పరిష్కారమవుతాయి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చింతరేవుల గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో సూర్య రిపోర్టర్ జి వెంకటేశ్వర్లు పారుచర్ల గ్రామం కూతురు జీ స్వప్న పేరుతో చింతరేవుల శివారులో సర్వేనెంబర్ 587 ఒక ఎకరా 32 గుంటలు భూమిని కొనుగోలు చేసి జి స్వప్న పేరిట రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 760 అఫ్2021 రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇట్టి తన వ్యవసాయ భూమిలో పక్కనే ఉన్న సర్వేనెంబర్ 588 లో సాగు చేస్తున్న రైతు అక్రమంగా తన పొలంలో గుడిసె గడ్డివాములు వేసుకొని పశువులను కట్టివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని. ఎన్నిసార్లు ఖాళీ చేయమని చెప్పినా ఖాళీ చేయట్లేదు అని భూ భారతి రెవెన్యూ సదస్సు చింతరేవుల లో సూర్య రిపోర్టర్ జి వెంకటేశ్వర్లు. జిల్లా అదునపు కలెక్టర్ లక్ష్మి నారాయణ తో వివరించాడు. జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ స్పందించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పట్టాదారు పాసుబుక్ పరిశీలించి సర్వే రిపోర్ట్ ఆధారంగా పోలీస్ కంప్లైంట్ ఇవ్వమని సూచించాడు. భూములపై రైతులకు పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు.అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని,భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా సంవత్సర ప్రారంభ దినోత్సవం నాడు విద్యార్థులకు దుస్తులు, బుక్కులు పంపిణీ



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం కోన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నూతన విద్యా సంవత్సరం రోజున విద్యార్థులకు దుస్తులు, బుక్స్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలలో కొత్తగా చేరే విద్యార్థులు తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో గ్రామంలో గల ప్రతి విద్యార్థి తన ప్రభుత్వ పాఠశాలలోని నమోదు చేయించాలని గవర్నమెంట్ కల్పించే అన్ని వసతులను తల్లిదండ్రులకు వివరించి చెప్పడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుంది. ఆట పాటల ద్వారా వివిధ రకాల కృత్యాల ద్వారా విద్యాబోధన మరియు కంప్యూటర్ విద్య నేర్పించడం జరుగుతుంది. కావున మీరందరూ ఈ విద్యా సంవత్సరంలో మీ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించగలరు ఈ కార్యక్రమంలో పాఠశాలలో చేరిన విద్యార్థులకు మరియు పాత విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు స్కూలు యూనిఫామ్ మరియు నోట్ బుక్ గ్రామ పెద్దల చేతుల మీద పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ శరత్ రెడ్డి, ఏ ఏ పీ సి చైర్మన్లు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికై కృషి చేస్తున్న డీకే అరుణకు అభినందనలు -రఘువీర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా అభివృద్ధి పనుల కోసం హోస్టినలో అలుపెరుగని ప్రయత్నాలు చేస్తున్న అరుణమ్మకు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ పాలమూరు పార్లమెంటు సభ్యురాలుగా నిరంతరం ప్రజల్లో ఉంటూ వివిధ కమిటీల పేరుతో నిత్యము పనుల సందడిలో ఉంటూనే నారాయణపేట జిల్లా కేంద్రంలో సైనిక్ స్కూల్ కొరకు కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ సత్వర పనుల కొరకు రోజు సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి వివరిస్తున్నారని ఆమె నిరంతర ప్రయత్నాల వల్ల జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తరఫున రావాల్సిన అనేక పనులు త్వరలోనే ప్రారంభమై పూర్తి అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయా పనుల సాధనలో భగవంతుడు ఆమెకు పూర్తి సహకరించాలని ప్రార్థిస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు గురువారం పున ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వేసవి సెలవులు ముగిసిన నేపథ్యంలో అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాల, డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మిగతా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు పాం శాలలకు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. అమరచింత పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులను ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి పంపిణీ చేశారు. విద్యార్థులందరూ సకాలంలో పాఠశాలలకు ఎక్కువ సంఖ్యలు హాజరై చదువులను అభ్యసించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ తమ పిల్లలపై అశ్రద్ధ వహించకుండా విద్యార్థుల చదువుల పట్ల పర్యవేక్షణ ఉండాలని కోరారు. పాఠశాలల పున ప్రారంభం రోజే విద్యార్థులు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అగ్రిప్ప, వేనాచారి, అనురాధ, వైదూర్యమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన రైతులు రైతు భరోసా కు నమోదు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి రమేష్**



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని రైతులు 05.06.2025 నాటికి భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్న అర్హత కలిగిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. భూములు రిజిస్ట్రేషన్ అయినవారు అర్హులుగా గుర్తించి మండలంలో మొత్తము 290 మంది దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు. క్లస్టర్ల వారిగా వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పునుంతల 58. వెల్టూరు 57. పెనిమెల్ల 35. మామిళ్ళపల్లి 45. గట్టుకడిపల్లి 29. మర్రిపల్లి 24. పిరాట్యానిపల్లి 42. పైన తెలుపబడినటువంటి క్లస్టర్ల విధంగా తమ తమ ఏఈఓ లకి దరఖాస్తు ఫారాలని జూన్ 20వ తారీకు వరకు అందజేయాలని ఆయన కోరారు.కావలసిన పత్రాలు 1.దరఖాస్తు ఫారం,2.ఆధార్ కార్డు, 3.బ్యాంకు అకౌంట్, భూమి పుస్తకము జిరాక్స్ లు సమర్పించాలని రైతులను కోరారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకున్యాయం చేయాలి



**పాలమూరు మేజర్ న్యూస్:** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో బాధితులకు వెంటనే ఆర్థిక సహాయము అందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లాకార్యదర్శి కురుమయ్య ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జిల్లా కేంద్రంలోని సింధు హోటల్ దగ్గర కలిసి వినతి పత్రం ఇచ్చారు. అగ్రకులాలు, ఆధిపత్య కులాల, చేతిలో దాడులు హత్యలు,అత్యాచారాలు, కుల దూషణలకు గురైన బాధితులు రెండు సంవత్సరాలు నుంచి కలెక్టరేట్ సి సెక్షన్ చుట్టూ ఆర్థిక సహాయం కోసం తిరుగుతున్నారని,చట్టం ప్రకారము 45 రోజుల్లో ఆర్థిక సహాయము ఇవ్వాల్సి ఉన్నా అమలు కావడం లేదని,జిల్లాలో 250 మంది పైగా ఆర్థిక సహాయం అందక తీవ్రనిరాశకు గురి అవుతున్నారని తెలిపారు. చైర్మన్ స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకువెళ్లి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు,టౌన్ కార్యదర్శి ఆది విష్ణు, నాయకులు శీను పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం పదవిని బీసీలకు ఇవ్వాలి - బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు దాసరి అజయ్ కుమార్ యాదవ్

**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణలో ముఖ్యమంత్రి పదవిని బీసీలకు ఇవ్వాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు దాసరి అజయ్ కుమార్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కీలకమైన మంత్రి పదవులన్నీ అగ్రవర్ణాలకు ఇచ్చి బీసీలకు మాత్రం నామమాత్రపు మంత్రి పదవులు ఇవ్వడం సరికాదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల నిజమైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో సీఎం పదవిని ఎందుకు ఇవ్వడం లేదని ప్రకటనలో ప్రశ్నించారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని రాహుల్ గాంధీని ప్రకటనలో కోరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించకపోతే రాబోయే ఎన్నికల్లో బీసీలు ఓటు హక్కు ద్వారా తగిన గుణపాఠం చెబుతారని ప్రకటనలో పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా - ఎంఎల్ఏ జి. మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన యువకుల కుటుంబాలను ప్రభుత్వం తరఫున ఆదుకొని అండగా ఉంటానని దేవరకద్ర ఎంఎల్ఏ జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. గత రెండు రోజుల క్రితం అడ్డాకుల మండలపరిధిలోని గుడిబండకు చెందిన యువకులు పవన్ కుమార్ సాయి తేజ, రాఘవేంద్రలు నాగార్జునసాగర్ లో పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో మాల్ పరిసర ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన యువకుల మృతదేహాలకు గురువారం గుడిబండ లో నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి న సందర్భంగా మాట్లాడారు. మండల కాంగ్రెస్ నాయకులు మృతదేహాలకు నివాళులర్పించారు.

## గుడిబండలో యువకుల మృతదేహాలకు నివాళులర్పించిన మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అడ్డాకుల మండల పరిధి లోని గుడిబండ కు చెందిన వాస పవన్ కుమార్, వాస సాయికుమార్, వాస రాఘవేంద్ర మృతదేహాలకు గురువారం అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎన్ రాజశేఖర్ రెడ్డి గుడిబండలో నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన రాముడు మృతదేహానికి నివాళి అర్పించారు. పలువురు మండల బీఆర్ఎస్ నాయకులు మృతదేహాలకు నివాళి అర్పించారు.

## గట్టుకే పేరుతెచ్చిన ధీరుడు గద్వాల మాజీ ఎమ్మెల్యే భీమన్న వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** బడుగు,బలహీన వర్గాల నాయకుడు మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు అని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అన్నారు.గురువారం భీముడు వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా భీముడు సమాధి దగ్గర కుటుంబ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత గట్టు భీముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ.. ఈ గద్వాల్ లో రచ్చకట్టమీద కూసోవాలంటే పెత్తందార్లకు బయపడి పారిపోయే కాలంలో ఏకంగా అసెంబ్లీలో కూసోని గుండె ధైర్యం నూరిపోసిన మహానుభావుడు గద్వాల మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడిని ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలు ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు భీముడు సతీమణి భువనేశ్వరి,వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప,మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హన్మంతు నాయుడు,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.ఆర్. శ్రీధర్, పాతపాలెం ఆనంద్ గౌడ్,అరగిద్ద బాలకృష్ణ నాయుడు,దడవాయి నర్సింహులు, ఓబులోనిపల్లి పరుశరాముడు, ఇందువాసి వసంత్,రమేష్,బల్గేర బజారన్న, ఫిలిప్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు విగ్రహానికి నివాళి అర్పించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు 6వవర్ధంతి సందర్భంగా గట్టు మండలంలోని బల్గెర గ్రామంలో వర్ధంతిని నిర్వహించారు. పార్టీ నాయకులు,కుటుంబ సభ్యులతో కలిసి బాసు హనుమంతు నాయుడు గట్టు భీముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోనేష్, డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,ఎస్.రాము నాయుడు, రాయపురం వీరేష్,రాజు నాయుడు,బసప్ప,కిష్టప్ప,బాసు గోపాల్, సుధాకర్, బాసు బొజ్జయ్య నాయుడు,రాజు,గంగాధర్,రామాంజనేయులు, కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సన్మానించిన బిటిఏ నాయకులు



**పాలమూరు మేజర్ న్యూస్:** ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య గురువారం జిల్లాకు వచ్చిన సందర్భంగా బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు గౌరవపూర్వకంగా కలిసిశాలువా, పూలమాలలతో సన్మానించా రు. ఈ సందర్భంగా బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయించాలని, డిప్యూటీ డిఇఓ పోస్టులకు ప్రమోషన్లు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు సానిటరీ కిట్లు, అందించాలని, ఎస్సీ ఎస్టీ అమ్మాయిలకు సైకిల్లు ఇవ్వాలని,దళిత సంఘాలకు ఉపాధ్యాయ సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించు కొనేందుకు స్థలము, ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

## పాఠశాలకు పోడియం వితరణ చేసిన విద్యార్థులు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2024-25 బ్యాచ్ విద్యార్థులు పాఠశాలకు పోడియంను వితరణ చేశారు. ఎస్ ఎస్ సి విద్యార్థులు లు 10వేల రూపాయల విలువగల పోడియంను ఉపాధ్యాయులకు అందజేశారు. 2024-25 బ్యాచ్ విద్యార్థులు అఫ్రాన్, గౌతమ్, మురళి, అవేజ్, జెస్సికా, నందిని, స్నేహ, రాణి, కీర్తన, ప్రియా ఆధ్వర్యంలో పోడియం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు అనురాధ, సునీత, అగ్రిప్ప, వేణాచారి, వైదూర్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు 6వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని గట్టు మండలం బల్గేరా గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు 6వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఆయన ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు సతీమణి భువనేశ్వరి, రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, జి. వేణుగోపాల, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ, రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు ఉరుకుందు చంద్రశేఖర్ యుగంధర్ గౌడ్, రామకృష్ణ నాయుడు, వారి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ తెలిపారు. గురువారం పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని సంతోష్ పేర్కొన్నారు, ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్య హక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు నితిన్, మల్లేష్, సాయి విష్ణు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రేవతి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పరుమాల రేవతి విద్యార్థులకు ఉచిత పుస్తకాలు,ఏకరూప దుస్తులను పంపిణి చేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో పూర్తిగా ఉచితంగా అందజేస్తోంది... ప్రైవేటు,కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం అందిస్తుందని, ప్రతి ఒక విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలను పంటపొలాలో పనులకు ఇతరత్రా పనులకు పంపకుండా పాఠశాలకు పంపాలని రేవతి సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజు,సెర్ఫ్ ఆర్డినేటర్ నవీన్,అంగన్వాడీ సత్యమ్మ పాల్గొన్నారు.

## బిజెపి నూతన మండల కార్యవర్గం ఎన్నిక.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బిజెపి నూతన మండల కార్యవర్గం ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కల్వకుర్తి మండల బిజెపి సంస్థగత ఎన్నికల అధికారి మొగిలి దుర్గాప్రసాద్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా బి, బాలకృష్ణ, పుట్ట మల్లేష్, సోమ సువర్ణ, రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీలుగా బచ్చుకూర శ్రీశైలం, ఎం శ్రీనివాసులు, సెక్రటరీలుగా సైదులు గౌడ్, పి లింగారెడ్డి, పి, స్వరూప, ఎం, శ్రీలత కోశాధికారి, రాఘవేంద్ర చారి, కార్యవర్గ సభ్యులుగా 34 మంది ఎన్నికయినట్లు దుర్గ ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు, గ్రామస్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ బాబీ దేవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, నాయకులు బండెల రామచంద్ర రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, సురేందర్ గౌడ్, బోడ నరసింహ సింగల్ విండో వైస్ చైర్మన్ శ్యాంసుందర్, బకి కుమార్, తదితరులు ఉన్నారు.

## భరోసా, షిటీం,సఖి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది విధులను, అందిస్తున్న సేవలను పరిశీలించిన జిల్లా ఎస్పీటి శ్రీనివాస రావు ఐపీఎస్




**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని రెవెన్యూ కాలనీలో ఉన్న భరోసా, షి టీం మరియు సఖి కేంద్రాలను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావుఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించి కేంద్రాల నిర్వహణ, సిబ్బంది విధులను పరిశీలించారు. అందులో భాగంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కాన్ఫరెన్స్ హాల్, డైనింగ్ హాల్, మెడికల్ రూమ్, సపోర్ట్ పర్సన్, స్టేట్మెంట్ రికార్డు, కౌన్సిలింగ్ రూమ్ లను పరిశీలించి భరోసా సిబ్బంది యొక్క పనితీరు మరియు రోజు వారి కేసుల గురించి తెలుసుకోవడం జరిగింది. లైంగిక వేధింపులకు గురై భరోసా కేంద్రానికి వచ్చే బాధితుల కు ఒకే గొడుగు కింద అన్ని సేవలు నిర్ణిత సమయంలో అందించాలని, వారికి తగిన సహాయం కూడా సకాలంలో అందేలా చూడాలని తెలియజేస్తూ సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. షి టీం కేంద్రాన్ని సందర్శించి రిసెప్షన్, కౌన్సిలింగ్ మరియు రైటర్ రూమ్ లను, రికార్డ్స్ ను పరిశీలించారు. నేటి నుండి విద్యా సంస్థలు ప్రారంభము అవుతునందున రోజు ఒక చోట అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గుర్తించిన హాట్ స్పాట్స్ లలో పకడ్బంది గా నిఘా ఉంచాలని ఆదేశించారు. భరోసా, షి టీం కేంద్రాల నిర్వహణ పై ఎస్పీ సిబ్బందిని అభినందించారు. అనంతరం సఖి కేంద్రాన్ని సందర్శించి సెంటర్ ఫంక్షనింగ్ ను, సిబ్బంది విధులను పరిశీలించారు. అక్కడ బాధిత మహిళలకు అందిస్తున వసతి, భోజనం ఏర్పాట్లు, అందుతున్న కౌన్సిలింగ్, వస్తున్న కేసులు మొదలగు అంశాల గురించి ఇంచార్జి అధికారి శోభా ఎస్పీ కి వివరించారు. ఎస్పీ వెంట గద్వాల సిఐ టంగుటూరి శ్రీను, గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ ,భరోసా, షి టీం డబ్ల్యూ ఎస్ ఐ స్వాతి, కోఆర్డినేటర్ శివాని, సఖి కేంద్రం ఇంచార్జి శోభా, భరోసా, సఖి , షి టీం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలకు బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే : జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట:** మేజర్ న్యూస్. మండలంలోని దమగ్నాపూర్ సీతారాంపేట్ గ్రామాలకు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును గురువారం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అదే బస్సులో ప్రయాణికులు, నాయకులతో కలిసి ప్రయాణించారు.ఎన్నో ఏళ్ల నుంచి బస్సు సౌకర్యానికి నోచుకోని మా గ్రామాలకు బస్సు సర్వీసు మొదలు కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జిఎంఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వట్టెం శివకుమార్, ఎద్దుల మధుసూదన్ రెడ్డి, రవి గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన ఎంఈఓ రవీంద్రబాబు ఉపాధ్యాయులకు విద్యార్థుల సంఖ్యను పెంచాలన్న ఎంఈఓ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు ప్రాథమిక పాఠశాల జీరబండలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ రేవులపల్లి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ మరియు నోట్ బుక్స్ ను అందించడం జరిగింది. బడిబాటలో భాగంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఉదయం ప్రాథమిక పాఠశాల ధరూర్ ను సందర్శించి పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న చెట్టును తీసివేయాలని పాఠశాల హెడ్మాస్టర్ కు సూచించడం జరిగింది. వర్షాలు పడుతున్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది.ధరూర్ మండల కేంద్రము లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ యూనిఫాం పంపిణీ కార్యక్రమం లో ధరూర్ మండల మహిళా సమాఖ్య కార్యదర్శి ఖాజబీ, క్లస్టర్ కో ఆర్డినేటర్ జయరాజు, ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి,మరియు ఉపాధ్యాయులు, వివోఏ పద్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తిలో రెవెన్యూ సదస్సు. తహసిల్దార్ ఇబ్రహీం.



**కల్వకుర్తి, మేజర్ న్యూస్ :** నేడు కల్వకుర్తి మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఇబ్రహీం గురువారం ఒక ప్రకటన తెలిపారు. పట్టణంలోని రైతు వేదిక వద్ద ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ ఇబ్రహీం పేర్కొన్నారు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 14 న మెగాజాబ్ డ్రైవ్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎచ్ సిఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలోమహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న టెక్బీ కార్యక్రమం కోసం 2024-2025 విద్యా సంవత్సరంలో ఎంపిసి ,బై పిసి ,సిఈసి ఎచ్ ఈసి,వొకేషియోటీనల్ పూర్తి చెసి 75 శాతం మార్కులు ఉన్న విద్యార్థులకు ఈ నెల జూన్ 14 న ఫాతిమా విద్యాలయం స్కూల్ క్రిస్టియన్‌పల్లి, మహబూబ్ నగర్ లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి కౌసర్ జహాన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు పదో తరగతి మెమో, ఇంటర్ మార్క్ షీట్, ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫోటో, ఆండ్రాయిడ్ ఫోన్ తో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 8317638406, 7981834205 లో సంప్రదించాలని సూచించారు.

# వార్డుల విభజన అశాస్త్రియం



**- ప్రజల మనోభావాలకు విరుద్ధంగా విభజన**

**- మాజీ మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సింహులు**

**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ నగర పాలిక వార్డు ల విభజన శాస్త్రీయంగా లేదని..అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి జరిగిన పొరపాట్లను సరి చేయాలనీ మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు డిమాండ్ చేసారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు.శాస్త్రీయంగా మహబూబ్ నగర్ నగర పాలిక వార్డు ల విభజన చేయాలనీ కోరారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం తో ప్రజల నుంచి వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో గెలిచేందుకు అవకాశం ఉన్న విధంగా అధికార పార్టీ ల నాయకులు కొత్త వార్డులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇదే విధంగా వార్డు ల విభజన చేస్తే భవిష్యత్ లో అభివృద్ధి కి ఆటంకం కలుగుతుందని అన్నారు. పెద్ద గ్రామ పంచాయతీ లు.. వార్డు లాపేరు కనుమరుగయ్యే విధంగా విభజన చేసారని పేర్కొన్నారు. స్థానిక ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా కొత్త వార్డు ల ఏర్పాటు ఉందని తెలిపారు. అధికారులు సరి చేయకుంటే ప్రజాక్షేత్రం లోకి వెళ్లి ప్రజలకు వాస్తవాలు వివరించి పోరాటం చేస్తామని పేర్కొన్నారు.పట్టణ అధ్యక్షులు శివరాజ్ మాట్లాడుతూ.. గతంలో వార్డు ల విభజన సమయంలో అందరూ ఒప్పుకున్న తరువాతే ఆమోదం తెలిపినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారు అన్ని పక్షాల సలహాలు తీసుకున్న తరువాతే ముందుకు వెళ్లాలని అధికారులకి చెప్పిన విషయాన్నీ ఆయన గుర్తు చేసారు. ఒకదగ్గర కూర్చొని వార్డు ల విభజన చేయడం కాదని, అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించాలని, సీనియర్ వార్డు మెంబెర్లతో సమావేశం పెట్టి వారి నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు. ఇదే రితిగా అధికారపార్టీ తీరు ఉంటే ఎన్నికల్లో తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని పేర్కొన్నారు. కొన్ని వార్డు లో ఎక్కువ ఓట్లు ఉన్నాయ్.. కొన్ని వార్డు లో ఎక్కువ ఉన్నాయని అన్నారు. చేస్తున్న పొరపాట్లను ఎత్తి చూపితే ప్రతిపక్షం నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని చెప్పడం సరికాదని తెలిపారు. ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, మాజీ కౌన్సిలర్స్ అనంతరెడ్డి, రామ్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, శరత్ చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులపై జాప్యం చేయరాదు.

**- వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి - మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు.**



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య పనులపై జాప్యం చేయరాదని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం కల్వకుర్తి పట్టణంలో జరుగుతున్న కార్యక్రమాలను పుర కమీషనర్ మహమ్మద్ షేక్ తో కలిసి వార్డుల వారీగా తిరుగుతూ పరిశీలించారు, ఆయా వార్డులలో మురికి కాలువలలోని పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న పనులను పరిశీలించారు, పట్టణ ప్రజలకు తడి పొడి చెత్త లను వేరుచేసి ప్రతి రోజు ఇంటింటికి వచ్చే పురపాలక సంఘం ఆటోకు అందజేయాలని అవగాహన కల్పించారు, పాంప్లెట్స్ పంచడం, ఆటో ద్వారా మైక్ అనౌన్స్మెంట్ చేయించడం తదితర కార్యక్రమాలను నిర్వహించారు, మహిళా సంఘాల గ్రూపులకు ప్రతిరోజు పట్టణంలో తిరుగుతూ ప్రతి ఒక్కరికి తడి పొడి చెత్త లను వేరుచేసి పురపాలక సంఘం ఆటోలకు ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలని సూచనలు చేశారు, డిఆర్సిసి సెంటర్ ను సందర్శించారు, అనంతరం పుర కార్యాలయం లో సిబ్బంది తో రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు, పట్టణం లో ఉన్న బకాయి ఆస్తి పన్నులను వంద శాతం వసూలు చేయాలని పలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో ఏ ఈ షబ్బీర్ అహ్మద్, మేనేజర్ రాజకుమారి నోరి, సానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న, వార్డు ఆఫీసర్లు, మహిళా సంఘాల సభ్యులు, పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వంగూరు మండల కేంద్రంలో తొలి తెలంగాణ పబ్లిక్ స్కూల్

**- నూతన విద్యా సంవత్సరం నుంచే అమలు**

**- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి సామాజిక బాధ్యతగా తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి**





**వంగూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రథమంగా వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మారుస్తూ ఈ నూతన విద్యా సంవత్సరం నుండే ఎల్ కేజీ నుండి ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేట్ చేస్తూ అన్ని తరగతుల విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందుకు అనుగుణంగానే ఇలాంటి పాఠశాలలను నెలకొల్పి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మండల కేంద్రంలో ప్రయోగాత్మకంగా నెలకొల్పిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి 30 మంది విద్యార్థుల తల్లిదండ్రులతో నూతనంగా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూతెలంగాణ పబ్లిక్ స్కూల్ లో పారదర్శకంగా నిధుల నిర్వహణ చేపట్టి మెరుగైన విద్యా ఫలితాలను పొందేందుకు కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో పనిచేస్తారని ఆయన తెలిపారు. విద్యార్థి కేంద్రంగా విద్యావ్యవస్థ అభివృద్ధి కావాలని మండలంలోని పెద్ద పాఠశాలగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచేందుకు పాఠశాలల అభివృద్ధికి గ్రేడింగ్ ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రుల ద్వారా సేకరించిన అభిప్రాయాలు సిఫారసులు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేయడానికి అయినా సిద్ధంగా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులువిద్యావేత్తలు తల్లిదండ్రులతో విద్యాభివృద్ధిపై సమాలోచన సమావేశాన్ని నిర్వహించారు. వివిధ తరగతుల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలను జిల్లా కలెక్టర్ విద్యా కమిషన్ చైర్మన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలోవిద్యా కమిషన్ సభ్యులు ఆచార్య %ూ.ా%. విశ్వేశ్వరరావు డా.చారకొండ వెంకటేష్ జ్యోత్సశివా రెడ్డి డిఇఓ రమేష్ కుమార్ డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్ ఆర్డిడిఏ పిడి చిన్న ఓబులేసు అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ మండల విద్యాధికారి మోహనా చారి ఎంపీడీవో బ్రహ్మాచారి ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పామిరెడ్డి పల్లెలో ఎద్దుల బండి గిరుక పోటీలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఎద్దుల బండి గిరిక లాగుడు పోటీలు ఆ గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలోని చంద్రగడ్, పామిరెడ్డిపల్లి, సింగంపేట పలు గ్రామాల నుంచి ఎద్దుల బండి గిరికలాగుడు పోటీల్లో ఆయా గ్రామాల నుంచి 15 ఎద్దుల జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో పామిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మాధవరెడ్డి ఎద్దులు మొదటి స్థానంలో నిలువగా, చంద్రఘడ్ గ్రామానికి చెందిన దిలీప్ ఎద్దులు రెండో స్థానంలో నిలిచాయి, మూడో స్థానంలో సింగంపేట గ్రామానికి చెందిన కుక్కల వెంకటయ్య నిలిచారు. సాయంత్రం జరిగిన సమావేశంలో మొదటి బహుమతి 15000, రెండో బహుమతి 8000, మూడో బహుమతి 5000 నగదు డబ్బులను ఇచ్చి వారికి శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శేఖర్, మోహన్, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, రాజు, చంద్రాయుడు, మన్యపు రెడ్డి, రామాంజి, సురేష్, రాజ్ కుమార్, అక్కంబర్, మాసన్న ,చిన్న, అశోక్, తులసి రామ్, ఉన్నారు.



## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సర్కారు బడులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒకటే ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట: మేజర్ న్యూస్ :** ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం పాఠశాలల పునః ప్రారంభం కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెద్ద వడ్డేమాన్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాలలో మౌలిక వసతులు పాఠశాల పున ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తమ ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుందన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒకటే మార్గమన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన సౌకర్యాలతో పాటు అర్హత, అనుభవం కలిగిన టీచర్లున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ మురళీకృష్ణ, మండలాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, వట్టెం శివకుమార్, రాఘవేందర్ రెడ్డి, వెంకటేష్, అమరేష్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## పీయు కొనసాగుతున్న టీజీపీ ఈ సెట్ ఎంపికలు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో ప్రతిష్టాత్మకంగా టిజిపి ఈ సెట్ ఎంపికలు జరుగుతున్నాయి. గురువారం పియూ లో జరుగుతున్న టిజిపి సెట్ ఎంపికలకు ముఖ్య అతిథులుగా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం మరియు శ్రీరామ్ వెంకటేష్ హాజరయ్యారు. ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,మొదటి రోజు బుధవారం పారదర్శకంగా ఎంపికలు జరిగాయని, ఏర్పాట్లు అన్ని సర్వం సిద్ధం చేశామని, అత్యవసర పరిస్థితులలో అవసరమగు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. ఈ సెట్ నిర్వహణ బాధ్యతను అప్పగించిన తెలంగాణ ఉన్నత విద్యా మండలికి ధన్యవాదములు తెలియజేశారు. రెండో రోజు బి.పెడ్ లో 544 మంది విద్యార్థులకు గాను 370 మంది విద్యార్థులు హాజరయ్యారని, 174 మంది గైర్హాజరయ్యారని, అదేవిధంగా డీ పెడ్ కోర్స్ లో 231 మంది విద్యార్థులకు గాను 145మంది విద్యార్థులు హాజరయ్యారని,86 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ దిలీప్ ,ఫిజికల్ డైరెక్టర్ డా శ్రీనివాస్ తెలిపారు.

## బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మిద్దాం : వి. రజినీ సివిల్ జడ్జి



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో హరిజనవాడ లో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి వి రజిని ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. 14 సంవత్సరాల లోపు పిల్లలు అందరు కూడా కచ్చితంగా పాఠశాలలకు వెళ్లాలని సూచించారు. బాల బాలికలను పనిలోకి తీసుకున్న వ్యక్తులు కానీ సంస్థలు కానీ చట్టం ప్రకారం శిక్ష అర్హులు అవుతారు అని తెలియజేశారు. చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్, సీనియర్ సిటిజన్ యాక్ట్ గురించి తెలియజేశారు. అన్ని రకాల వర్గాల బాల బాలికలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందిస్తామని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు వారి పాటలతో ప్రజలలో బాల కార్మికులు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, చిన్నమ్మ తామస్, కవిత, రాంబాబు, ఉత్తరయ్య , శ్రీదేవి , కృష్ణయ్య , పాల్గొన్నారు.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలబడమే మోడీ లక్ష్యం:

### - సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బిజెపి మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ అధ్యక్షతన చిట్యాల క్రాస్ రోడ్స్ లోని డిఎస్ కన్వెన్షన్ హాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన పై మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. కార్యాశాలకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ మోడీ హయాంలో గత 11 ఏళ్లలో రాష్ట్రానికి పిఎన్ కిసాన్ సమ్మన్ నిధి పథకం ద్వారా 31 లక్షల రైతులకు ఏడాదికి 6000/- రూలు 99% రైతులకు పెట్టుబడి సాయం, ముద్ర యోజనలో 76 లక్షల లోన్ ఖాతాల ద్వారా 72,000 కోట్ల నిధులు పీఎం జన్‌ధన్ యోజన కింద 1.27 కోట్ల ఖాతాల్లో 5,157 కోట్లు నిధులు ఉన్నాయని పీఎం స్వనిధి పథకం 4,26,257 లబ్ధిదారులకు 1226 కోట్లు పీఎం ఆవాస్ పట్టణ యోజన ద్వారా 2.4 లక్షల ఇల్లు నిర్మాణం ప్రారంభమై2.2 లక్షల నిర్మాణం పూర్తయ్యాయని 6150 కోట్ల ఆర్థిక సహాయం మంజూరై 3806 కోట్లు విడుదల విడుదలయ్యాయని, పీఎం గ్రామ సడక్ యోజన కింద 4948 కోట్ల నిధులతో 14,331 కి.మీ. రోడ్లు మంజూరై 12,800 కి.మీ. పూర్తయ్యాయని,383 వంతెనలు పూర్తయ్యాయని జాతీయ రహదారులు 2019 నుండి 2025 వరకు 19000 కోట్ల వ్యయంతో 1488 కి.మీ రోడ్డు నిర్మాణం అయిందని 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అరకురగా జరిగిన అభివృద్ధి మోడీ గారి హయాంలో 100 రెట్ల వేగంతో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 82,59,718 కార్డులు జారీ అయ్యాయని గత 30 రోజులలో 6268 కార్డులు ఇచ్చామని ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు 11, 84,203 ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించామని పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద అంత్యోదయ అన్న యోజన ద్వారా 5.67 లక్షల కుటుంబాలకు మొత్తంగా 1.9 కోట్ల మందికి లబ్ధి చేకూరిందని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పథకంలో 55 లక్షల క్రియాశీల కార్మికుల ద్వారా 2020 నుండి 63 లక్షల ఆస్తులు నిర్మించి 22 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని స్వచ్ఛభారత్ పథకం ద్వారా 6093 కమ్యూనిటీ సౌచాలయాలు సౌచాలయ సముదాయాలు 31 27 637 వ్యక్తిగత గృహ సంచాలయాలతో 892 గ్రామాలను బాలయ్య బహిరంగ మలవిసర్జన నిషేధ గ్రామాలుగా ప్రకటించబడ్డాయని గుర్తు చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తొలి పసుపు బోర్డును 2023 లో తెలంగాణకు కేటాయించారని ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని తెలంగాణ రాష్ట్రంలో రైల్వే స్టేషన్ ఆధునికరణ సామర్థ్యం పెంపు సుస్థిర రవాణాకు 80000 కోట్లు కేటాయించి 42 వేల కోట్లు పూర్తిస్థాయి విద్యుదీకరణ కొత్త రైల్వే లైన్ నిర్మాణం స్టేషన్ల ఆధునీకరణ తో పాటు కొత్తగా 346 కిలోమీటర్లు రైలు మార్గాలు నిర్మితమయ్యాయని అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద బేగంపేట్ వరంగల్ కరీంనగర్ స్టేషన్ల ను ప్రధాని వర్చువల్ గా ప్రారంభించారని, 39 మోడల్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణానికి 400 కోట్లు వెచ్చిస్తోందని సికింద్రాబాద్ స్టేషన్ 7220 కోట్లతో పునర్నిర్మించి ప్రారంభించారని త్వరలోనే నాంపల్లి కాచిగూడ రైల్వే స్టేషన్లను మోడల్ స్టేషన్లుగా ఆధునీకరించనున్నారని రాష్ట్రంలో 40 స్టేషన్ల ను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేస్తూ దక్షిణ మధ్య రైల్వే జోన్ లో 119 స్టేషనులను పునర్నిర్మాణానికి ఎంపిక చేశారని, ఎంఎంటిఎస్ ఫేస్ టు పనులను 1100 కోట్లతో ప్రారంభించిందని తెలంగాణకు రైల్వే తయారీ యూనిట్ మంజూరు చేస్తూ 521 కోట్లతో కాజీపేటలో నిర్మించనున్నారని తెలియజేశారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం 11 ఏళ్లలో 2600 కి మీ జాతీయ రహదారులకు 1.25 లక్షల కోట్లు ఖర్చు చేసిందని మరో 2500 కి మీ విస్తరించాలని కేంద్రం భావిస్తుందని హైదరాబాద్ కి తలమానికంగా ఉన్న రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును 350 కి మీ పొడవుతో కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్లతో నిర్మించనుందని, 350 కి.మీ రీజనల్ రింగ్ రోడ్డు చుట్టూ ఔటర్ రింగ్ రైల్వే రోడ్డు కేంద్రం ప్రతిపాదించి దాదాపు 26 వేల కోట్ల వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టుకు ఫైనల్ లొకేషన్స్ సర్వే కోసం రైల్వే మంత్రిత్వ శాఖ 13.95 కోట్లు మంజూరు చేసిందని రాష్ట్రంలో ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ వైద్య విద్య మరియు పరిశోధన సౌకర్యాలు అందించడానికి బీబీనగర్ లో ఎయిమ్స్ సంస్థాపించారని 638 కోట్ల వ్యయంతో రామగుండం ఎరువుల కార్పొరేషన్ లిమిటెడ్ 2170 కోట్ల అంచనా వ్యయంతో హసన్- చర్లపల్లి ఎల్పీజీ పైప్లైన్ ప్రాజెక్టు న నిర్మించారని రాబోయే నాలుగేళ్లలో నిర్మాణంలో ఉన్న మరియు నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పథకాలు పూర్తయితే తెలంగాణ రాష్ట్రం దేశంలో గుజరాత్ తర్వాత ఆర్థిక అభివృద్ధిలో పారిశ్రామిక రంగంలో రెండవ స్థానానిక చేరుకుంటుందని ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పాలనకు నిదర్శనం అని పేర్కొన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి సర్పంచ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీనివాసులు జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు పి బాలరాజు మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ చిన్న నరసింహ శ్రీనివాస్ గౌడ్ పోతు శ్రీనివాసులు లక్ష్మీకాంతరెడ్డి చిన్న యాదవ్ సత్యనారాయణరావు రాజేష్ కుమారి అంజి కుమారి అంజి రాజేందర్ వెంకటేష్ నాయక్ సోమన్న రమేష్ యాదగిరి అంజి తిరుమలేష్ కుమార్ కరుణాకర్ మధుసూదన్ రెడ్డి రంజిత్ పాల్గొన్నారు.

## జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైన ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి గ్రామంలో ఎగరాలి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా పీడిత వర్గాలను ఏకం చేద్దాం, అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు నడుద్దాం. విద్యా , ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి. కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వివరణ :- సామాజిక ఉద్యమాల సారథి, ప్రజా ఉద్యమాల వారధి ఉద్యమాల ద్వారా పాలకుల మెడలు వంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాల అందించిన సమర్థవంతమైన ప్రజా ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగ సారథ్యంలో అణగారిన వర్గాలు ఐక్యమై హక్కులతో పాటు అధికారం కోసం అడుగులు వేయాలని ఏంఆర్పిఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాదిగ అన్నారు. పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో కమ్యూనిటీ హాల్ దగ్గర ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని మాజీ సర్పంచ్ గట్టు మన్యం మాదిగ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ... అంబేద్కర్ గారు ఉన్నప్పటి నుండి నేటి వరకు మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసం పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్మిస్తుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ మాదిగల కోసమే ఏర్పాటు చేసిన, మాదిగల వరకే పరిమితం కాలేదని ఈ సమాజంలో పీడింపబడుతున్న ప్రతి వర్గం పక్షాన నిలబడి తన పోరాటాలను నిర్వహించిందని, పాలకుల మెడలు వంచి అనేక సంక్షేమ పథకాలను ఫలితాల రూపంలో సమాజానికి అందించిందని అన్నారు. ఆరోగ్య శ్రీ అయిన, వికలాంగుల పెన్షనైన వృద్ధులు వితంతువుల పెన్షనైన ఆకలి కేకల పోరాటంతో రేషన్ కోట బియ్యం పెంపైన ఫాస్ట్ ట్రాక్కోర్టులైన ఇలా ప్రతి వర్గం పక్షాన నిలబడి సమాజం పట్ల తన బాధ్యతను నిర్వర్తించిందని గుర్తు చేశారు. ఈ దేశంలో 100% సక్సెస్ రేట్ ఉన్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ గారేనని, కృష్ణ మాదిగ గారి సారథ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటాలు చేసి మాదిగల ఉపకులాల చిరకాల ఆకాంక్షైన ఎస్సీ వర్గీకరణను సాకారం చేసుకున్నామని, విద్యా , ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని కోరారు. జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైనా ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయాలని అందుకోసం ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ విభాగాలను పునర్నిర్మానం చేసుకొని మాదిగలను శక్తివంతంగా తయారు చేయాలని అన్నారు, తదనంతరం కొమ్ము దేవరాజు మాదిగ పెద్దమందడి మండల కో ఇంచార్జి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏకగ్రీవంగా నియమించడం జరిగింది అధ్యక్షులు: గట్టు భగవంతు మాదిగ ఉపాధ్యక్షులు: గట్టు రామచంద్రయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి: గట్టు ఆంజనేయులు మాదిగ కార్యవర్గ సభ్యులు: గట్టు నాగేష్ మాదిగ, గట్టు వెంకటేష్ మాదిగ, గట్టు విజయకుమార్ మాదిగ, సలహాదారులు: గట్టు దయాకర్ మాదిగ, గట్టు మన్యం మాదిగ, గట్టు సతీష్ మాదిగ, గౌరవఅధ్యక్షులు: గట్టు గోపయ్య మాదిగ, గట్టు మన్యం మాదిగ మాజీ సర్పంచ్ మాదిగ, మహేష్ మాదిగ, పెంటన్న మాదిగ, నాగమ్మ మాదిగ ,ఈరన్న మాదిగ మాదిగ, మాదిగ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు ఖనిజ సంపదను దోచి పెట్టేందుకే ఆపరేషన్ కగార్: బాల నరసింహ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** దేశం అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు అడవుల నుంచి నక్సలైట్లు ఆదివాసీలను తరిమేసేందుకు బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ విమర్శించారు. గురువారం వనపర్తి సిపిఐ జిల్లాలో జిల్లా కార్యదర్శి కే విజయరాములు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల కోసం పనిచేస్తుందా, ప్రజల కోసమా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనని బిజెపి దేశభక్తి గురించి మాట్లాడుతోందని, పోరాటంలో పాల్గొన్న వారు ఉంటే రుజువు చేయాలన్నారు. భారతదేశం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రిమోట్ కంట్రోల్ లో పనిచేస్తుందనిగతంలో ఎన్నడు ఈ పరిస్థితి లేదన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడాలని బిజెపి చెబుతోందని సతీసహగమనం వంటి దురాచారాలు దేశంలో కొనసాగాలా బిజెపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. వానాకాలం మొదలైందని రాష్ట్రంలో రైతులకు విత్తనాలు ఎరువులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తగినన్ని ఎరువులను రాష్ట్రానికి కేంద్రం ఇవ్వలేదని చెబుతున్నారని గుర్తు చేశారు. 35 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని వెంటనే మాఫీ చేయాలన్నారు. రైతు భరోసా నాలుగు ఎకరాలు ఉన్న రైతుల వరకే వేశారని తక్కిన రైతులకు రైతు భరోసా సొమ్ము ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ వికాస్ పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ప్రజలు రైతుల సమస్యలపై పోరాటానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రయ్య, అబ్రహం, సీఎన్ శెట్టి, రవీందర్, భాస్కర్, గోపాలకృష్ణ, కుతుబ్, శ్రీహరి, దంగు కురుమయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రాంగణంలో పొంచి ఉన్న ప్రమాదం !
### - పసిప్రాణాలతో ఎందుకు ఈ నిర్లక్ష్యం?



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వీరశెట్టిపల్లి తండా ప్రాథమిక పాఠశాల, నాగమ్మ గడ్డ (అంగన్వాడీ) పూర్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో తెరిచి ఉన్న బోరు బావి,నీటి కోసం తవ్విన రంధ్రం, దాని పైకప్పు లేదు. ఇది చాలా ప్రమాదకరంగా ఉంది.ఇక్కడికి 2.5-10ఏళ్ల వయస్సు కలిగిన చిన్నారులు చదువుకోవడానికి వస్తారు. ఇంత ప్రమాదకరంగా ఉన్న విషయంపై సంబంధిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియదు.స్పందించవలసిన సమయంలో స్పందించకపోతే జరగవలసిన నష్టం జరిగిపోతుంది దానికి బాధ్యులు ఎవరు?

## సీఎం సహాయ నిధి చెక్కును లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని మాల్ దొడ్డి గ్రామానికి చెందిన , ఉలిగమ్మ తండ్రి హనుమంతు కు చికిత్స నిమిత్తం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయం నిధి క్రింద 19000 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, నాయకులు విక్రమ్ సింహారెడ్డి, రంగస్వామి, అంజి సాగర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రాములవారి తలంబ్రాలు పంపిణీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** భద్రాద్రి రాములవారి తలంబ్రాలు మండల కేంద్రంలోని శ్రీ వెంకట దత్త నిలయం వి వెంకటలక్ష్మి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గోపాల్పేటకు చేరుకున్న తలంబ్రాలను పంపిణీ చేశారు వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి రాముల వారి తలంబ్రాలు మహిళలకు ఉచితంగా పంపిణీ అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ రిటైర్డ్ కండక్టర్ నరేందర్ ప్రసాద్ రమేష్ శెట్టి సాయి ఆర్యన్ టైలర్స్ శీను రాజు సంతు అక్షయ శ్రీ ధను శ్రీలత మమత శేఖర్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి మార్చుకోవాలి
### - మాజీ మార్కెట్ డైరెక్టర్ గండోజు గంగాధర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి మార్చుకోవాలని మాజీ మార్కెట్ డైరెక్టర్, బిజెపి నాయకులు గండోజు గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం పరిధిలో లేని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచి ఇప్పుడు మా చేతిలో లేదు కేంద్రం బిజెపి ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందని తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయలేక తెలంగాణ ప్రభుత్వం తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి దోబూచు లాడుతుందన్నారు, ఒక బీసీ నేత అయినా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎంపీ ఆర్ కృష్ణయ్య స్పందించి తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఎందుకు చేయరో అన్న మాటకు కొంత మంది బీసీల చేత అవమానపురిత స్టేట్మెంట్ ఇప్పించడం చాలా దురదృష్టకరమన్నారు. బీసీల కోసం ఎన్నో సంవత్సరాల నుండి ఆర్ కృష్ణయ్య ఉద్యమాలు చేస్తున్న నాయకుని పై పరోక్ష దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవ్ పలికారు.

# మహిళలకు వరంగా మారిన నవరత్నాలు

- గుండా మనోహర్
- యెన్నం శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో ఉచితంగా మహిళలకు నైపుణ్య శిక్షణ
- ఈ శిక్షణ పొందిన వారికి బ్యాంకు రుణాలు
- ఈ నెల 17 న మొదటి బ్యాచ్ అభ్యర్థులకు ఎమ్మెల్యే చేతులమీదుగా సర్టిఫికెట్ల ప్రధానం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రం మహిళలకు వరంగా మారిందని మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రం పర్యవేక్షకులు గుండా మనోహర్ పేర్కొన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రంలో రెండవ బ్యాచ్ పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎంతో మేధోమథనం చేసి మహిళలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన కేంద్రమే మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రం అని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఈ శిక్షణా కేంద్రంలో కంప్యూటర్, బ్యూటీషన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ లలో శిక్షణ ఉచితంగా ఇస్తున్నామని, ఇప్పటి వరకు మొదటి బ్యాచ్ లో 217 మంది శిక్షణ పూర్తి చేసుకోగా, రెండవ బ్యాచ్ లో 247 మంది విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా సెంటర్ లో శిక్షణ పొందిన మహిళలు 30-40% వరకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాయని, మిగతావారు కూడా తమ ఇంటి దగ్గరనే స్వయం ఉపాధి పొందుతున్నారని, ఇక్కడ శిక్షణ తీసుకొని, ఏదైనా యూనిట్ ప్రారంభించాలనుకునే వారి కోసం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు ఎమ్మెల్యే బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు ఇప్పిస్తూ సహకారం అందిస్తున్నారని, ఇప్పటికే మొదటి బ్యాచ్ పూర్తిచేసుకున్న కొందరు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొంది స్వతహాగా యూనిట్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ నెల 17 వ తేదిన మొదటి బ్యాచ్ పూర్తి చేసుకున్న వారికి ఎమ్మెల్యే చేతులమీదుగా సర్టిఫికెట్లను అందజేస్తామని, అదే రోజు రెండవ బ్యాచ్ వారికి ఫేర్వెల్ పార్టీ ఇస్తున్నట్లు తెలిపారు. మూడవ బ్యాచ్ కు అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఆసక్తి గల వారు అప్లై చేసుకోవాలని, వచ్చే బుధవారం తరగతులు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా మహిళలు ఈ కోర్సులో ఉచితంగా ప్రవేశం పొందవచ్చు అని, అందుకు సంబంధించిన ఫీజును ఎమ్మెల్యే చెల్లిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రం ఇంచార్జీ నిజలింగప్ప, ఎమ్మెల్యే పి.ఎ. అనిల్, సెట్విన్ సంస్థ ఇంచార్జీ విజయ్ కుమార్, మహబూబ్ నగర్ ఫస్ట్ ఫ్యాకల్టీ గౌతమి, భవాని, కవిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా బాదేపల్లి హైస్కూల్ శతాబ్ది సంబరాలు చేసుకుందాం

### - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** బాదేపల్లి బాలుర బెడ్పిహైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా చేసుకుందామని స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. హైస్కూల్ 100ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం పూర్వ విద్యార్థుల కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్, మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హైస్కూల్ 100ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కో ఆర్డినేషన్ కమిటి తేది నిర్ణయిస్తే మూడురోజుల ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ తో పాటు మంత్రులను ఆహ్వానించే బాధ్యత తనదేనన్నారు. మూడు రోజుల సంబరాలు మునుపెన్నడు ఎక్కడ జరగని విదంగా చేసుకుందామని, అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. అయితే శీతాకాల విడిదికి హైదరాబాద్ వచ్చే రాష్ట్రపతిని ఆహ్వానించి అదే సమయంలో వేడుకలు జరుపుకుందామని కో ఆర్డినేషన్ కమిటి సభ్యులు తెలియజేస్తున్నారని, అందుకోసం ముఖ్యంత్రి ద్వారా ప్రయత్నిద్దామన్నారు. త్వరలోనే కో ఆర్డినేషన్ కమిటిని ముఖ్యమంత్రి వద్దకు. తీసుకువెళ్తానని ప్రకటించారు. అయితే మహబూబ్ నగర్ ఎంపి డీకే అరుణను సైతం కలుసుకుని రాష్ట్రపతిని ఆహ్వానిదామన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని, శతాబ్ది ఉత్సవాల వేళ పాఠశాలను మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా శతాబ్ది సంబరాలు ప్రారంభిస్తు ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కో ఆర్డినేషన్ కమిటి సభ్యులు బి.రవిశంకర్, వి. కృష్ణ, రమణాచార్యులు, ఇబ్రహీం, వెంకటేశ్, పెద్దిబాలు, పరమటయ్య, శ్రీహరి, సంతోష్ చారి, బాబర్లతోపాటు పట్టణ ప్రముఖులు బి.శివకుమార్, కె. లక్ష్మయ్య, యాదయ్య, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఎంఈఓ మంజులాదేవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రిజర్వేషన్ నిబంధనలు అమలు చేయాలి
### - ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు విద్యుత్ శాఖ ఉద్యోగుల వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ లోని రికార్డు అసిస్టెంట్ క్యాడర్లో రిజర్వేషన్ నిబంధనలు అమలు అయ్యేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం అందజేశారు. గురువారం జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీచుపల్లి, రీజినల్ సెక్రటరీ గంగాధర్ ,ప్రెసిడెంట్ నారాయణ, డివిజన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350